తేది: 27.03.2017

ద్రావిడ విశ్వవిద్యాలయం తెలుగు భాష & అనువాద అధ్యయన శాఖ డా. యస్. చిన్నరెడ్డయ్య సంచాలకులుగా **"తెలుగు సాహిత్య చరిత్ర – పునర్నిర్మాణ ఆవశ్యకత"** అన్న అంశంపై రెండు రోజుల యు.జి.సి జాతీయ సదస్సును వర్శిటీ ఎమెనో భవనంలో సోమవారం ప్రారంభించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ గారు పాల్గొన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ కులసచివులు ఆఆచార్య జె.ప్రతాప్‌రెడ్డి విశిష్ట అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ... పరిమిత ఆధారాలతో పునర్మితమైంది చరిత్ర అని, నిరూపిత ఆధారాలతో అనేకమార్లు పరిశీలించి నిరూపించబడింది, శాస్త్రీయమైనదని అన్నారు. ఈ సాహిత్య చరిత్ర, భాషా చరిత్రల్లో 11వ శతాబ్దం వరకు ఎటువంటి పరిశోధనలు జరగలేదని, తరువాత వచ్చిన రచనలపైనే అనేక మంది అనేక రకాలుగా భాషా విశేషాలను తెలియజేయడం జరిగిందన్నారు. కందుకూరి, పింగళి లక్ష్మీకాంతం, నాగయ్య మొదలైన వారు తెలుగు సాహిత్య చరిత్రాంశాలను గురించి వివరించారన్నారు. తెలుగు సాహిత్య చరిత్రాంశాలను వివరిస్తూ పింగళి సూరన, తెనాలి రామక్రిష్ణులు సమకాలీనులేనే ప్రస్తావన వుందన్నారు. పరిశోధక విద్యార్థులు ఏ అంశంపైన పరిశోధనలు చేస్తున్నప్పటికీ ప్రాచీన సాహిత్యాన్ని అధ్యయనం చేయవలసినటువంటి అవసరం ఉందన్నారు.

ఈ సదస్సులో బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం ఆచార్యులు ఆచార్య బూదాటి వేంకటేశ్వర్లు కీలకోపన్యాసం చేస్తూ... కావ్యాలను కవితాదృక్పథంతో కాకుండా ప్రక్రియా దృక్పథంతో సాహిత్య చరిత్ర నిర్మాణం జరగాలన్నారు. కవితా చరిత్రలే సాహిత్య చరిత్రలు కావని, కవులు ఏ విధంగా యుగకర్తలనే విషయాలను నిరూపిస్తూ సాహిత్య చరిత్ర నిర్మాణం జరగాలన్నారు. కావలి వెంటక వీరాస్వామి మొదలు ఇప్పటి వరకు వచ్చిన అన్ని సాహిత్య చరిత్రల్లోని విశేషాశాలను వివరించారు.

సదస్సు సంచాలకులు డా. చిన్నరెడ్డయ్య మాట్లాడుతూ... తెలుగు సాహిత్య చరిత్ర పునర్నిర్మాణం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలుగు సాహిత్య చరిత్ర పునర్మిర్మాణంపై నిర్దిష్టమైనటువంటి సూచనలు, చర్చ జరగాలనే ఉద్దేశంతో ఈ సదస్సును ఎంచుకోవడం జరిగిందన్నారు.

ఈ సదస్సులో రెక్టార్ ఆచార్య జి.బాలసుబ్రమణియన్, తెలుగు శాఖ డా. కె. శ్రీదేవి, డా. భూక్య తిరుపతి, డా. ఎ. కె. వేణుగోపాల్‌రెడ్డి, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



